విషవాయువులతో రోగాల బారిన ప్రజలు



ప్రజాదీవెన యాత్రలో మక్కాన్‌సింగ్



పార్టీలో చేరుతున్న ఎంపీపీ విజయ

• కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎస్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని: జీడీకే–5 ఓసీపీ విషవాయువులతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఆదివారం ప్రజాదీవెన యాత్రలో భాగంగా 10, 11, 12, 30వ డివిజన్లలో పాదయాత్ర ద్వారా ఆయన పర్యటించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

బీఆర్‌ఎస్ పాట్యాల ఎంపీటీసీ మస్కం శ్రీనివాస్, పాట్యాల వార్డ్ మెంబర్ తోకల రాజేందర్, మాజీ వార్డ్ మెంబర్ బండారి వెంకటేశ్ ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రామగుండంలో..

రామగుండం: కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌ను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆదివారం రామగుండం రైల్వేస్టేషన్‌లో పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ముఖ్య ప్రతినిధి అనుమాస శ్రీనివాస్, వీరన్ననాయక్, ఇబ్రహీం, కూన విజయ్, జబ్బార్, తార, అనిత, యాకూబ్, ముస్తాక్, తాజ్, మేకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

పాలకుర్తి: బసంత్‌నగర్ బీఆర్‌ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు తంగెడ అనిల్‌రావు, వార్డుసభ్యులు ఆరిఫ్, అఫ్జల్, బీఆర్‌ఎస్ మైనార్టీ మండల జనరల్ సెక్రటరీ అతిఖ్‌లు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌లో చేరిన అంతర్గాం ఎంపీపీ

గోదావరిఖని: బీఆర్‌ఎస్ నాయకులు అంతర్గాం ఎంపీపీ దుర్గం విజయ ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ అభ్యర్థి ఎంఎస్ రాజ్‌ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక లక్ష్మిప్రసన్నగార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ మద్ది వెంకటేశ్‌గౌడ్, గౌడ్ సంఘం ప్రెసిడెంట్ మద్ది బాపగౌడ్ కాంగ్రెస్‌లో చేరారు.

పాట్యాల ఎంపీటీసీ..

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని బీఆర్‌ఎస్‌కు చెందిన పాట్యాల ఎంపీటీసీ మస్కం శ్రీనివాస్, పాట్యాల వార్డు సభ్యుడు తోకల రాజేందర్, మాజీ వార్డు సభ్యుడు బండారి వెంకటేశ్ ఆదివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి మద్దతు ఇవ్వాలి



సుల్తానాబాద్‌రూరల్: కొదురుపాకలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



సుల్తానాబాద్: ప్రచారంలో చైర్‌పర్సన్ సునీత

• ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్‌రూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి అని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి, కొదురుపాక, నారాయణపూర్ గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే ప్రచారం చేశారు. ఇంటింటా తిరుగుతూ బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి మద్దతు ఇవ్వాలన్నారు. ఎంపీపీ బాలాజీరావు, సర్పంచ్‌లు కోమలత, మూల స్వరూప, ఉపసర్పంచ్ మహేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు సురేశ్, మూల హరీశ్ ఉన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

సుల్తానాబాద్: అభివృద్ధికి సహకరించిన వారికే ప్రజలు అండగా నిలిచి ఓట్లు వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు. ఆదివారం పట్టణంలోని ఆరోవార్డులో ప్రచారం చేశారు. మాజీ జెడ్పీటీసీ ఐల రమేశ్, పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, ముత్యం రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు జ్ఞానేశ్వరి, అరుణ, మమత, గోపి, తిరుపతి, కమల, దయాకర్, సాజిద్, ముత్యాలు, పర్శరాములు, ఇల్లారావు పాల్గొన్నారు.

దాసరిని మూడోసారి గెలిపించండి

ఎలిగేడు: పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని మూడోసారి గెలిపించాలని ఆదివారం మండలంలోని ధూళికట్ట, లాలపల్లి, ఎలిగేడు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, జెడ్పీవైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక, ఎంపీపీ తానిపర్తి స్రవంతి, బద్దం తిరుపతిరెడ్డి, మారం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీఆర్‌ఎస్ ధ్యేయం..

జూలపల్లి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పథకాలను ఇంటింటా అందించిన బీఆర్‌ఎస్ పార్టీనే భారీ మెజారిటీతో గెలిపించాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ అధ్యక్షుడు తొగరు శ్రీనివాస్ కోరారు. మండలంలోని పెద్దాపూర్ శివారు గ్రామం కొత్తపల్లెలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో పూరెల్ల గంగయ్య, కల్లెపెల్లి అంజయ్య, లచ్చయ్య, లక్ష్మీనర్సయ్య, చంద్రయ్య, రాకేశ్, తిరుపతిరెడ్డి ఉన్నారు.

'బీఆర్‌ఎస్ అవినీతిపాలనను అంతమొందిద్దాం'

• కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ సర్కార్ సాగిస్తున్న అవినీతి పాలనను అంతమొందించి, కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పాటుపడదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని అమర్‌చంద్ కల్యాణమండపంలో ఆదివారం సీపీఐ, ప్రజాసంఘాల జనరల్‌బాడీ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావుతో కలిసి మాట్లాడారు.

కాంగ్రెస్ చేరిన కౌన్సిలర్, ముదిరాజ్‌లు

పెద్దపల్లి మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ పస్తం హన్మంతు, మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.

హిట్టు కొడతా.. ఓట్లు పడతా

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో ఉదయం వాకర్లతో కలిసి వాకింగ్ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావు ఇలా కాసేపు క్రికెట్ ఆడారు. బ్యాట్ చేతబూని హిట్టు కొడతా...ఓట్లు పడతా అని అన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్‌ఎస్

ఓదెల: ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని కాంగ్రెస్ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయరమణరావు అన్నారు. మండలంలోని గుండ్లపల్లె, కనగర్తి, మడక, తండా, అబ్బిడిపల్లె, పొత్కపల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన ప్రచారం చేశారు.



పెద్దపల్లిరూరల్: బ్యాటింగ్ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణారావు

కాంగ్రెస్‌ను ఆదరించండి

జూలపల్లి: కాంగ్రెస్ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి విజయరమణరావును గెలిపించాలని ఆయన సతీమణి పావని కోరారు. మండలంలోని పెద్దాపూర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్: కాంగ్రెస్ పెద్దపల్లి అభ్యర్థి చింతకుంట విజయరమణారావు సతీమణి పావని సుల్తానాబాద్‌లోని 5వ వార్డులో ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట, ఎలిగేడు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

ఎలిగేడు: మండలలలోని ఎలిగేడు, రాములపల్లి, ర్యాకల్‌దేవుపల్లి, లాలపల్లి నుంచి బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.



పెద్దపల్లిరూరల్: మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

కర్ణాటక పథకాలపై బీఆర్‌ఎస్ దుష్ప్రచారం

పెద్దపల్లిరూరల్: రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక బీఆర్‌ఎస్, బీజేపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని కర్ణాటక శాసన మండలి సభ్యుడు నాగరాజు ఆరోపించారు. పెద్దపల్లిలో ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు.

ఓటేసి ఆశీర్వదిస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

• బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

మంథని/మహాముత్తారం: ఓటేసి ఆశీర్వదిస్తే గండికామారాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మహాముత్తారం మండలంలోని గండికామారం, చింతలపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజు, రైతుసమితి మండలాధ్యక్షుడు రాము, మహాముత్తారం ఎంపీటీసీ శ్రీపతి సురేశ్ ఉన్నారు.

ఆలోచించి ఓటేస్తే.. సేవకులుగా పనిచేస్తాం

మంథని: ఐదేళ్లకోమారు ఓట్ల కోసమ వచ్చే నాయకుడు.. ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేసే సేవకులు ఎవరో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. ఆదివారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బోయిన్‌పేటలో ఇంటింటా ప్రచారం చేశారు. పుట్ట మధుకు ఓటు వేసి గెలిపించాలని, సేవకులుగా పనిచేస్తామని అన్నారు.



మహాముత్తారం: పుట్టమధుకు స్వాగతం పలుకుతున్న గండికామారం గ్రామస్తులు

పుట్ట మధును గెలిపించాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాష్ట్రంలోని బీసీ నాయకులను గెలిపించుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంఘాల నాయకులు కోరారు. ఆదివారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేరకుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుడ్ల సమ్మయ్య, బహుజన పార్టీ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు కె.యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ మాట్లాడారు. బీసీ నాయకుడైన బీఆర్‌ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌ను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు గెలిపించాలని కోరారు. నాయకులు బుర్ర మూత్యాలగౌడ్, బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ఇజ్జగిరి సాకేత్ పాల్గొన్నారు.



మంథని: కుండ తయారు చేస్తున్న పుట్ట శైలజ

రాష్ట్రం కోసం 45 రోజులు జైల్లో ఉన్నా..



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే చందర్

• బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని: ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేశానని, 45రోజుల పాటు జైల్లో ఉన్నానని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం స్థానిక 27వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేటర్ కలువల శిరీష సంజీవ్, నాయకులు అచ్చ వేణు పాల్గొన్నారు. స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో క్రీడాకారులతో మాట్లాడారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు

గోదావరిఖని: స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో పలువురు పార్టీలో చేరగా ఎమ్మెల్యే చందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఉద్యమ నాయకుడు విజయం సాధించాలి

జ్యోతినగర్: రాష్ట్ర ఉద్యమ నాయకుడు కోరుకంటి చందర్ మళ్లీ ఎమ్మెల్యేగా విజయం సాధించాలని ఉద్యమకారులు చేపట్టిన పాదయాత్రను మేయర్ అనిల్‌కుమార్, డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు గులాబీ జెండా ఊపి ప్రారంభించారు. ఆదివారం ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని చిలుకలయ్య ఆలయం నుంచి రామునిగుండాల ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు.

చేపల మార్కెట్‌లో ఎన్నికల ప్రచారం

రామగుండం: పట్టణంలోని సండే మార్కెట్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ రామగుండం అభ్యర్థి చందర్ తరఫున ఆయన అభిమానులు ప్రచారం చేపట్టారు.

యైటింక్లయిన్‌కాలనీ: ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా రామగుండం 15, 16, 17, 18, 19వ డివిజన్లలోని పోతనకాలనీ, యైటింక్లయిన్ కాలనీలో రోడ్ షో నిర్వహించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చందర్, రామగుండం ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌తో కలిసి ప్రచారం చేశారు.

ఇందిరమ్మ జయంతి



కేక్ కట్ చేస్తున్న నాయకులు

జూలపల్లి: మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గండు సంజీవ్, యూత్ మండల అధ్యక్షుడు మానుమండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కోరెపు సంపత్, చంద్రమౌళి, చింతమల్ల రాములు, పాటకుల కొమురయ్య, రమేశ్, ఎండీ ఖాజా, రాంనారాయణ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన అందె శ్రీనివాస్, కవిత దంపతుల కూతురు సమత వివాహం సాయికిరణ్‌తో జరగగా నూతన వధూవరులను ఆశీర్వదించి రూ.5వేలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాలగాని సతీశ్, మేర శ్రీనివాస్, ఎండీ అంకూస్, తాజోద్దీన్, పెద్ది భరత్, కనుకయ్య, బండి రాజన్న ఉన్నారు.



'హరిత' చెట్లపై గొడ్డలి వేటు

జూలపల్లి: ఉపాధిహామీ పథకంలో రూ.లక్షలు వెచ్చించి నర్సరీల్లో పెంచి, ఉపాధి కూలీలతో మొక్కలు నాటించిన అధికారులు వాటి సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ నుంచి పెద్దాపూర్, అబ్బాపూర్ గ్రామాలకు 11కేవీ కరెంటు లైన్ కొత్తగా వేసేందుకు రోడ్డుపక్కనే హరితహారంలో నాలుగేళ్ల క్రితం నాటిన మొక్కలను కొట్టివేశారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోవడమే కాదు రూ.లక్షలు వృథా అయ్యాయని ప్రజలు అంటున్నారు. కరెంటు లైన్ రెండు మీటర్లు పక్కకు జరిపి వేస్తే చెట్లు దక్కేవని స్థానికులు వాపోతున్నారు.

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన

జ్యోతినగర్: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లోని విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతపై మండల విద్యాధికారి సంపత్‌రావు అవగాహన కల్పించారు. శనివారం టెంపరరీ టౌన్‌షిప్‌లోని జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ సెయింట్ క్లేర్‌లో చదువుతున్న పదో తరగది విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, అవగాహన కలిగి ఉండటంతో పాటు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారికి కూడా తెలియజేయాలని సూచించారు. విద్యార్థులకు విద్య, రాజ్యాంగం, ప్రాథమిక హక్కు, ఓటుహక్కుపై అవగాహన కల్పించడంతో పాటు ఈవీఎం, బ్యాలెట్ పేపర్ తదితర వాటి గురించి తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కోతుల వీరంగం

సుల్తానాబాద్: పట్టణంలోని శ్రీరాంపూర్ క్రాస్‌రోడ్ వద్ద వ్యక్తిపై పలు కోతులు ఒకేసారి వీరంగం చేశాయని స్థానికులు తెలిపారు. ఆదివారం ఉదయం అంజయ్య అలియాస్ ఆగయ్య పని నిమిత్తం సుల్తానాబాద్‌కు రాగా ఒకేసారి కోతులు గుంపుగా వచ్చి దాడి చేశాయి. దీంతో తీవ్రగాయాలు కాగా గమనించిన స్థానికులు కర్రలతో కోతులను కొట్టడంతో పారిపోయాయని స్థానికులు తెలిపారు. వెంటనే ఆయనను సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి డాక్టర్లు ప్రాథమిక వైద్యం చేశారు. మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కాలనీవాసులు కోరారు.

బియ్యం అందజేత

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని మార్కండేయ కాలనీలో గోవిందమ్మకు 50కిలోల బియ్యం, తాడిపత్రిని 8వవార్డు కౌన్సిలర్ చింతల సునీత అందజేశారు. రెండు రోజుల క్రితం అగ్నిప్రమాదంలో ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధమైంది. సమాచారం తెలుసుకొని వారి కుటుంబానికి అండగా నిలవాలని గుడిసెపై కోవడానికి తాడిపత్రి అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ సమత, కౌన్సిలర్‌లు దున్నపోతుల రాజయ్య, నిషద్ రఫీక్, మోబిన్, నర్సయ్య, శ్రీకాంత్, దేవయ్య, వనపర్తి బీమయ్య పాల్గొన్నారు.

పార్టీల సభలపై నిఘా నీడ

గోదావరిఖని: అధికార, ప్రతిపక్ష, స్వతంత్ర అభ్యర్థులపై నిఘా నీడ కొనసాగుతోంది. అన్ని పార్టీలు జనసమీకరణ, ఇతర అంశాలపై ఎప్పటికప్పుడు వీడియో చిత్రీకరిస్తున్నారు. ఆదివారం స్థానిక 27వ డివిజన్‌లో ఓ పార్టీ అభ్యర్థి రోడ్‌షో నిర్వహిస్తుండగా ఎన్నికల నిఘా బృందం వీడియో చిత్రీకరించింది.



చిత్రీకరిస్తున్న నిఘా బృందం



ఎప్పుడు ప్రారంభిస్తారో?

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని నీరుకుల్ల గ్రామ పంచాయతీ భవనం పూర్తయి.. నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడం లేదు. రూర్బన్ నిధులతో చేపట్టిన నూతన భవనం పూర్తి కాగా ప్రస్తుత ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాల్సి ఉంది. ఇంకెన్నడు ప్రారంభిస్తారోనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అలంకారప్రాయంగా భగీరథ ట్యాపులు



నీటి సరఫరా లేని భగీరథ ట్యాపు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లో ర్యాలచెట్టు, ఎల్లమ్మ గుడివాడల్లో మిషన్ భగీరథ ట్యాపులు అలంకారప్రాయంగా ఉన్నాయని ఆ వాడ ప్రజలు వాపోతున్నారు. ట్యాపులు బిగించినప్పటి నుంచి ఇప్పటివరకు ఏనాడు కూడా ట్యాపుల నుంచి నీళ్లు రాలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేలా చూడాలని వారు కోరుతున్నారు.

ప్రమాదకరంగా గుంత

సుల్తానాబాద్: పట్టణంలోని ఇందిరానగర్ మూలమలుపు వద్ద ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. మూలమలుపు కావడంతో రాత్రివేళలో గుంతతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. గుంతలను పూడ్చి ప్రమాదాలను నివారించాలని వాహనదారులు కోరుతున్నారు.



లక్ష్మీబాయి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



నివాళి అర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో ఆదివారం ఝాన్సీలక్ష్మీబాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బ్రిటిష్ పాలకులపై తిరగబడి అలుపెరుగని పోరాటం చేసిన ఝాన్సీరాణి జీవితాన్ని స్త్రీలు స్ఫూర్తిగా తీసుకుని స్వాతంత్ర్య సమరంలో పాలుపంచుకున్నారన్నారు. నాయకుడు బండి రాజశేఖర్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సాయితేజ అన్నారు. నాయకులు శ్రీధర్, రమ్య, నవ్య, మౌనిక పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన అందె శ్రీనివాస్, కవిత దంపతుల కూతురు సమత వివాహం సాయికిరణ్‌తో జరగగా నూతన వధూవరులను ఆశీర్వదించి రూ.5వేలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాలగాని సతీశ్, మేర శ్రీనివాస్, ఎండీ అంకూస్, తాజోద్దీన్, పెద్ది భరత్, కనుకయ్య, బండి రాజన్న ఉన్నారు.